సాక్షి
రంగారెడ్డి
శనివారం । 21 । అక్టోబర్ । 2023



కారు.. ప్రచార జోరు

బీఆర్ఎస్‌లో సిట్టింగ్‌లకే టికెట్లు ఇవ్వడంతో ఆ పార్టీ అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. 10లో▸



విపక్షాలకు చోటు లేదు

రాష్ట్రంలో విపక్షాలకు చోటు లేదని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బీఆర్ఎస్‌దే మూడోసారి అధికారమన్నారు. 10లో▸



ముగిసిన బ్రహ్మోత్సవాలు

మామిడిపల్లిలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి. 10లో▸

కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్యే 'చౌలపల్లి'



రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ప్రతాప్‌రెడ్డి తదితరులు

షాద్‌నగర్: షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన సందర్భంగా శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి తన అనుచర గణంతో అక్కడ హస్తం చెంతకు చేరారు. పార్టీలో చేరిన వారిలో ఫరూఖ్‌నగర్, కేశంపేట జెడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, తాండ్ర విశాల శ్రావణ్‌కుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మధురాపూర్ ఎంపీటీసీ భార్గవ్‌కుమార్‌రెడ్డి, మైనార్టీ నేత జమ్రుద్‌ఖాన్, కౌన్సిలర్ శ్రావణి, వైఎస్ఆర్‌టీసీ నాయకులు రమాదేవి, క్రాంతిరెడ్డి, రంగంపల్లి సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మధురాపూర్ సర్పంచ్ శివారెడ్డి, వేములనర్వ సర్పంచ్ మల్లేశ్, ఇప్పలపల్లి ఎంపీటీసీ మంజుల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

డిపాజిట్ దక్కలే!



- 2018 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 17 నియోజకవర్గాల నుంచి 362 మంది పోటీ
- వీరిలో 313 మంది డిపాజిట్ గల్లంతు
- ఓట్లను చీల్చడంలో కీలకంగా స్వతంత్రులు
- ఈసారి కూడా అదే స్థాయిలో పోటీ ఉండే అవకాశం

సాక్షి, రంగారెడ్డిజిల్లా: రాజ్యాంగం 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశమే కాదు.. పోటీ చేసే అవకాశం కూడా కల్పించింది. గుర్తింపు పొందిన పార్టీ నుంచే కాదు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలన్నా.. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన డిపాజిట్ చెల్లించాల్సిందే. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల వారు రూ.ఐదు వేలు, ఇతరులు రూ.10వేలు డిపాజిట్ చేయాలి. ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఆయా నియోజకవర్గాల్లో పోలైన ఓట్లలో 1/6 శాతం ఓట్లు సాధిస్తేనే డిపాజిట్ దక్కినట్లు అవుతుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మొత్తం 17 నియోజకవర్గాలు ఉండగా, వీటిలో 2018 ఎన్నికల్లో 362 మంది బరిలో నిలవగా, 313 మందికి కనీస డిపాజిట్ దక్కలేదు. నోటా కంటే తక్కువ ఓట్లు మాత్రమే వీరికి పోలయ్యాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చడంలోనూ, ప్రత్యర్థి పార్టీలను చిత్తు చేయడంలోనూ వీరు కీలకంగా వ్యవహరించడం విశేషం.

రంగారెడ్డిలో 146 మంది డిపాజిట్ గల్లంతు

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 2,57,711 ఓట్లు ఉండగా, వీటిలో 1,96,851 ఓట్లు (76.38 శాతం) పోలయ్యాయి. ఇక్కడి నుంచి మొత్తం 21 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, వీరిలో నలుగురికి మినహా మిగిలిన వారికి డిపాజిట్ దక్కలేదు. నోటాకు 1,151 ఓట్లు(0.58 శాతం) పోలయ్యాయి. డిపాజిట్ దక్కని అభ్యర్థులకు అంతకంటే తక్కువ శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. కులాలు, మతాలు, సంఘాల వారీగా ఓట్లను చీల్చి.. ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించడంలో వీరు కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది.
- ఎల్బీనగర్‌లో 4,93,841 మంది ఓటర్లు ఉండగా, 2,44,841 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడి నుంచి మొత్తం 36 మంది పోటీ చేయగా, ముగ్గురికి మినహా మిగిలిన వారికి డిపాజిట్ దక్కలేదు. నోటాకు 3,085 ఓట్లు (1.85శాత) పోలవడం విశేషం. మిగిలిన అభ్యర్థులకు నోటా కంటే తక్కువ శాతం ఓట్లే వచ్చాయి.
- మహేశ్వరంలో 4,23,261 ఓట్లు ఉండగా, 2,34,250 ఓట్లు (55.34 శాతం) మాత్రమే పోలయ్యాయి. ఇక్కడి నుంచి మొత్తం 18 మంది పోటీలో నిలవగా, వీరిలో ముగ్గురు మినహా మిగిలిన వారికి డిపాజిట్ దక్కలేదు. నోటాకు 2,171 ఓట్లు(0.93 శాతం) పోలయ్యాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు మినహా మిగిలిన వారికి నోటా కంటే తక్కువ వచ్చాయి.
- రాజేంద్రనగర్‌లో 4,41,074 ఓట్లు ఉండగా, 2,50,934 ఓట్లు (56.89 శాతం)పోలయ్యాయి. ఇక్కడి నుంచి మొత్తం 27 మంది అభ్యర్థులు పోటీ పడగా, వీరిలో నలుగురికి మినహా మిగిలిన వారికి డిపాజిట్ దక్కలేదు. నోటాకు 1,729 ఓట్లు (0.69 శాతం) నమోదయ్యాయి. టీఆర్ఎస్, టీడీపీ, ఎంఐఎం, బీజేపీ, అభ్యర్థులకు మినహా మిగిలిన వారికి నోటా కంటే తక్కువ వచ్చాయి.
- శేరిలింగంపల్లిలో 5,75,583 ఓట్లు ఉండగా, వీటిలో 2,79,805 ఓట్లు (48.61 శాతం) మాత్రమే పోలయ్యాయి. ఇక్కడి నుంచి మొత్తం 30 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, ముగ్గురికి మినహా మిగిలిన వారికి నోటా 3,637 (1.30 శాతం) కంటే తక్కువ ఓట్లు వచ్చాయి.
- చేవెళ్లలో 2,24,230 ఓట్లు ఉండగా, 1,77,197 పోలయ్యాయి. ఇక్కడి నుంచి మొత్తం 10 మంది అభ్యర్థులు పోటీ పడగా, ఇద్దరికి మినహా మిగిలిన వారికి నోటా 1,469 (0.83 శాతం) కంటే తక్కువ ఓట్లే వచ్చాయి.
- కల్వకుర్తిలో 2,04,002 ఓట్లు ఉండగా, 1,77,914 ఓట్లు (87.21 శాతం) నమోదయ్యాయి. ఇక్కడి నుంచి మొత్తం 16 మంది అభ్యర్థులు పోటీలో నిలబడగా, టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు మినహా మిగిలిన వారికి నోటా 1,334 (0.76) కంటే తక్కువే వచ్చాయి.
- షాద్‌నగర్‌లో 1,89,088 ఓట్లు ఉండగా, 1,66,527 ఓట్లు (88.7శాతం) పోలయ్యాయి. ఇక్కడి నుంచి 13 మంది పోటీ చేయగా, పది మందికి డిపాజిట్ దక్కలేదు. నోటాకు 1,909 ఓట్లు (1.15 శాతం) రావడం విశేషం.

వికారాబాద్ జిల్లాలో పది మందికే..

- పరిగి నియోజకవర్గంలో 2,29,436 ఓట్లు ఉండగా, వీటిలో 1,75,371 ఓట్లు (76.44 శాతం) పోలయ్యాయి. ఇక్కడి నుంచి మొత్తం 13 మంది పోటీ చేయగా, 11 మందికి డిపాజిట్ కూడా దక్కలేదు. నోటాకు 1,381 ఓట్లు (0.79 శాతం) నమోదయ్యాయి.
- వికారాబాద్‌లో 2,07,222 ఓట్లు ఉండగా, వీటిలో 1,53,722 ఓట్లు(74.18 శాతం) పోలయ్యాయి. ఇక్కడి నుంచి మొత్తం 13 మంది పోటీ చేయగా, వీరిలో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఏఐఎఫ్‌బీ అభ్యర్థులకు మినహా మిగిలిన వారికి డిపాజిట్ దక్కలేదు. నోటాకు 1,531 ఓట్లు(1.00 శాతం) వచ్చాయి.
- తాండూరులో 2,01,917 ఓట్లు ఉండగా, 1,56,436 ఓట్లు (77.48 శాతం) పోలయ్యాయి. మొత్తం 13 మంది అభ్యర్థులు పోటీ చేయగా, ఇద్దరికి మినహా మిగిలిన వారికి డిపాజిట్ దక్కలేదు. నోటాకు 787 ఓట్లు (0.50 శాతం) వచ్చాయి.
- కొడంగల్‌లో 2,01,941 ఓట్లు ఉండగా, 1,65,559 ఓట్లు (81.98 శాతం) పోలయ్యాయి. ఇక్కడి నుంచి మొత్తం 15 మంది పోటీలో నిలబడగా, వీరిలో 13 మందికి డిపాజిట్ కూడా దక్కలేదు. నోటాకు 1,472 ఓట్లు 0.89 శాతం వచ్చాయి.

'చేవెళ్ల నుంచి పోటీలో ఉంటా'

మొయినాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం నుంచి పోటీలో ఉంటానని టీపీసీసీ సభ్యుడు రాచమల్ల సిద్దేశ్వర్ వెల్లడించారు. మొయినాబాద్‌లోని తన నివాసంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అనేక రకాల సేవలందించానన్నారు. 2018 ఎన్నికల్లోనే చేవెళ్ల నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించానని.. చివరి నిమిషంలో మాజీ ఎమ్మెల్యే రత్నం కాంగ్రెస్‌లో చేరడంతో తనకు టికెట్ దక్కలేదన్నారు. ఈసారి కూడా చేవెళ్ల టికెట్‌కోసం ప్రయత్నం చేశానన్నారు. పార్టీ తీసుకున్న నిర్ణయం బాధాకరంగా ఉందన్నారు. అధిష్టానం పునరాలోచన చేసి తనకు పోటీచేసే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యకర్తలు, అనుచరులు తనవెంటే ఉన్నారన్నారు. అధిష్టానం టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా చేవెళ్ల బరిలో ఉంటానన్నారు.

మొదటి రాండమైజేషన్ పూర్తి

- కలెక్టర్ భారతి హోళికేరి

సాక్షి, రంగారెడ్డిజిల్లా: త్వరలో జరిగే శాసన సభ ఎన్నికలకు సంబంధించి మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ భారతి హోళికేరి అన్నారు. రాజేంద్రనగర్ ఈవీఎం గోడౌన్‌లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వీవీ ప్యాట్ల మొదటి రాండమైజేషన్ నిర్వహించారు. మూడు రౌండ్లు పూర్తయిన తర్వాత ఫైనల్ చేస్తామన్నారు. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలు వర్గాలకు అలాట్ చేస్తామన్నారు. మొదటి రాండమైజేషన్ పూర్తయిన కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ ల జాబితా రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, సంబంధిత అధికారులు ఉన్నారు.

ప్రతిపక్షాల హామీలు నమ్మొద్దు

- వారు ఇచ్చేది లేదు.. సచ్చేదిలేదు
- మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

చేవెళ్ల: ఎన్నికల కోసం ప్రతిపక్షాలు ఇస్తున్న హామీలు నామమాత్రమేనని అవి వారు ప్రజలకు ఇచ్చేదిలేదు.. సచ్చేదిలేదని ఆ పార్టీలకు ఓటు అడిగే అర్హత కూడా లేదని రాష్ట గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో శుక్రవారం నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్‌పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేసీఆర్‌ది కుటుంబ పాలన అంటున్న కాంగ్రెస్‌పార్టీది కుటుంబపాలన కాదా అని ప్రశ్నించారు. ఆ పార్టీ చెబుతున్న ఆరు గ్యారంటీ పథకాలను వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేసి చూపించాలని, అప్పుడే ప్రజలు నమ్ముతారని తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధిస్తారని చెప్పారు. ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి, ప్రతి గుండెకు అండగా ఉంటామనే భరోసా ఉందన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలతో ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకు వచ్చారన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. ప్రతిపక్షపార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేదని ఇప్పుడు అవకాశం ఇస్తే చేస్తామని చెప్పే మాటలు ఎవరూ నమ్మరన్నారు. ఈ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఏ మండలం అయితే ఎమ్మెల్యేకు అత్యధిక మెజార్టీ సాధిస్తుందో ఆ మండలానికి సొంతగా రూ.50లక్షలు అందిస్తానని ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి, రూ.5లక్షల నగదును అందిస్తామని మాజీ ఎంపీపీ ఎం.బాల్‌రాజ్ ప్రకటించారు. కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, నాగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, మహేందర్‌రెడ్డి, వాసుదేవ్‌కన్న, ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ మాలతి, మహిళా అధ్యక్షురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

లైసెన్సింగ్ బోర్డు సభ్యుడిగా బెనర్జీ

సాక్షి, రంగారెడ్డిజిల్లా: తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు సభ్యుడిగా నేమాల బెనర్జీ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం విద్యుత్ తనిఖీ ప్రధాన అధికారి ఎస్.శ్రీనివాసరావు చేతులు మీదుగా ఆయన ఈ నియామక పత్రాన్ని అందజేశారు. ఏడాది క్రితం బోర్డు సభ్యుడి పోస్టు కోసం నామినేషన్ దాఖలు చేశారు. రాజకీయ కారణాలతో నామినేషన్ వేసిన వ్యక్తిని కాకుండా మరో వ్యక్తికి నియామకం జరిగింది. దీంతో సదరు సభ్యుడు కోర్టును ఆశ్రయించారు. ఇది చట్ట విరుద్ధమని తేల్చి చెప్పింది. కోర్టు ఆదేశాల మేరకు ఇంధన వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి బెనర్జీని బోర్డు సభ్యుడిగా ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన తెలంగాణ ఎలక్ట్రికల్ బి గ్రేడ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలు అందిస్తున్నారు. తాజాగా బోర్డు సభ్యుడిగా నియమితులవడంపై సన్నిహితులు, తోటి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రేషన్ బియ్యం అమ్ముకోవద్దు



రేషన్ బియ్యంతో వండిన భోజనం తింటున్న రఘునందన్

కందుకూరు: రేషన్ బియ్యం ఎవరూ అమ్ముకోవద్దని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ నాయబ్ తహసీల్దార్ మాచన రఘునందన్ కోరారు. శుక్రవారం కందుకూరులో ఓ ఇంట్లో రేషన్ బియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ బియ్యం రుచిగా, నాణ్యతగా ఉండవన్న అపోహను వీడాలన్నారు. ఎక్కడి పంటను అక్కడే మిల్లింగ్ చేసి రేషన్ బియ్యంగా పంపిణీ చేస్తున్నామని, లబ్ధిదారులు దాన్ని తినడానికే వాడుకోవాలే తప్ప, దళారు లు, వ్యాపారులకు అమ్ముకోవద్దని సూచించారు. కొంతమంది అక్రమార్కులు అధిక ధర ఇచ్చి రేషన్ బియ్యం కొనడమే దందాగా పెట్టుకున్నారని చెప్పారు. జ నం వద్ద కొన్న బియ్యాన్ని మళ్లీ అధిక ధరకే విక్రయిస్తూ లాభాలు గడిస్తున్నారని, అలాంటి వారిని పట్టుకుని ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేస్తున్నామన్నారు.



















విపక్షాలకు చోటు లేదు

- మూడోసారి బీఆర్‌ఎస్‌దే అధికారం
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- ఆమనగల్లులో భారీ ర్యాలీ


ఆమనగల్లులో కార్యకర్తలతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: రాష్ట్రంలో విపక్షాలకు చోటు లేదని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ప్రజల సంక్షేమం కోసం రాత్రింబవళ్లు పనిచేస్తున్న బీఆర్‌ఎస్‌దే మూడోసారి అధికారమని పేర్కొన్నారు. శుక్రవారం ఆమనగల్లులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి నృత్యాలతో కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అనంతరం శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్‌కు స్థానం లేదన్నారు. త్వరలోనే జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజారంజక పాలన సాగిస్తున్నారని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పథకం అందని ఇల్లు లేదంటే అతిశయోక్తి కాదని స్పష్టంచేశారు. అభివృద్ధి, సంక్షేమం కావాలనుకునే వారంతా బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు. అధికార దాహంతో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్, బీజేపీలు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ఆ రెండు పార్టీలు కనుమరుగవుతాయని పేర్కొన్నారు. సమావేశంలో మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జెడ్పీటీసీ అనురాధ, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేశ్, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన తోట గిరియాదవ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్జున్‌రావ్, మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, రైతుసమన్వయ సమితీ కన్వీనర్ నిట్టి నారాయణ, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు దోనాదుల కుమార్, నాయకులు సయ్యద్ ఖలీల్, గుర్రం కేశవులు, బాలస్వామి, చుక్క నిరంజన్‌గౌడ్, శంకర్, కమటం రాధమ్మ, జయరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కారు.. ప్రచార జోరు

- అభ్యర్థుల ఖరారుతో దూసుకుపోతున్న అధికార పార్టీ
- టికెట్ల కోసం కాంగ్రెస్, బీజేపీ ఆశావహుల ఎదురుచూపు



తుర్కయంజాల్: బీఆర్‌ఎస్‌లో సిట్టింగ్‌లకే టికెట్లు ఇవ్వడంతో ఆ పార్టీ అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వివిధ కార్యక్రమాల ద్వారా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మరో వైపు లీడర్లు సైతం ఉదయాన్నే కండువాలు వేసుకుని ప్రచార పర్వంలోకి దిగుతున్నారు. దీంతో కేడర్‌లో ఉత్సాహం కనిపిస్తోంది.

తప్పని ఎదురు చూపులు

కాంగ్రెస్ ప్రకటించిన మొదటి జాబితాలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, ఎల్బీనగర్ నియోజకవర్గాల పేర్లు లేకపోవడం ఆ పార్టీ శ్రేణులను నిరాశకు గురి చేసింది. ఇక బీజేపీ ఇప్పటికీ ఒక్క జాబితా కూడా విడుదల చేయకపోవడంతో ఆశావహులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఇక పొత్తులో భాగంగా టికెట్ తమకే వస్తుందని ప్రచారం చేసుకుంటున్న సీపీఎం నేతలది సైతం ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

పోటీ నేపథ్యంలో పెండింగ్

కాంగ్రెస్ పార్టీ మొదటి విడతలో జిల్లాలోని షాద్‌నగర్, కల్వకుర్తి, చేవెళ్ల నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించగా మిగిలిన ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల కేండెట్లను పెండింగ్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టికెట్ మొదటి విడతలోనే ప్రకటిస్తారని అంతా భావించినా పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మర్రి నిరంజన్‌రెడ్డి, దండెం రాంరెడ్డి మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో వాయిదా వేశారు. ఇక మహేశ్వరం, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ టికెట్లపై కూడా పోటీ నెలకొనడంతో పెండింగ్‌లో పెట్టారు. ఆ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ రాష్ట్రంలోనే పర్యటిస్తున్నారు. ఇది ముగిసిన తర్వాతే రెండో లిస్ట్ ప్రకటిస్తారని ఆ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.

టికెట్ వచ్చాకే ప్రచారం

బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం శుక్రవారం ఢిల్లీలోని జేపీ నడ్డా నివాసంలో నిర్వహించారు. ప్రధాని మోదీతో సమావేశం అనంతరం తొలి జాబితా విడుదలయ్యే అవకాశాలున్నాయని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. . ఇప్పటి వరకు ఒక్క జాబితా కూడ ప్రకటించకపోవడంతో కార్యకర్తలు, నాయకులు నిస్తేజంలో ఉన్నారు. టికెట్లు ప్రకటించిన తర్వాతే ప్రచారం ప్రారంభించాలనే యోచనలో ఉన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నోముల దయానంద్‌గౌడ్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఎల్బీనగర్, మహేశ్వరం టికెట్లను ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంది.

దసరా తర్వాతే..

ఇప్పటి వరకు బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులందరినీ ప్రకటించి బీఫామ్‌లు అందజేయడంతో ప్రచారంలో ముందంజలో ఉన్నారు. నిత్యం సభలు, సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఆ పార్టీ ఇన్నేళ్లుగా చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ 5 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించకపోవడం, బీజేపీ జాబితాపై క్లారిటీ రాకపోవడంతో ఇరు పార్టీలు ప్రచారంలో కొంత వెనకబడుతున్నాయి. త్వరలోనే ఆ రెండు పార్టీలు టికెట్లు ప్రకటించే అవకాశాలు ఉండటంతో దసరా నుంచి రాజకీయం మరింత వేడెక్కుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక


మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ మహిళా నాయకులు, కార్యకర్తలు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ 31వ డివిజన్ జనప్రియ మహానగర్ కాలనీకి చెందిన పలువురు బీజేపీ మహిళా నాయకులు శుక్రవారం బీజేపీలో చేరారు. స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. వీరిలో పద్మనాగభూషణం, రోజా, వాణి, కల్పన, నందిత, సురేఖ, మానస, శోభ, సుభాషిణి, మహేశ్వరి, లావణ్య, సునీత, విజయలక్ష్మి, కౌసల్య, పుణ్య, ప్రమీల, లలిత, లక్ష్మి, మానికతో పాటు రఘునాథ్, రహీంఖాన్, పి.సత్యనారాయణ, సీహెచ్.సత్యనారాయణ, చొక్కారావు, నితీష్‌లకు మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరినట్లు మహిళలు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLES FOR SALE

■ టాటా 2518, 2020/2021 మోడల్ ఎసి కంటెయినర్ లారీలు అమ్మబడును. సంప్రదించండి. ఫోన్: 93921 21613 / 93462 22352 [B-786410]

■ TS05UC7260 Ashok LEYLAND DOST RLS BS IV/2018, TS08JM1908 SUZUKI GIXXER/2022 [HA-724]

Real Estate

COMMERCIAL SALE

■ Financial Dist 25,000Sft Leased Space for Sale 6% Return A Grade Building Fully Furnished must See! Loan Available Value for money Call: 9966557533 [H-193230]

FLAT FOR SALE

■ Affordable 2BHK Flats Near India's Largest BIO-TECH HUB, Genome Valley/ Great Investment For Rent Possession 6 Months Call: 7981538452 [H-193229]

■ 2 BHK Flats for Sale Shankarpally, Hyderabad. Below 40 Lacs with Bank Loan Available for More Details. Ph : 80193 35262 [V-2200]

0000570297-000002-Canara Bank 31.00x13.00 Canara Bank

HOUSE FOR SALE

■ Opp Jamai Osmania Rly Stn, Lalitha Nagar, 30 Sec Walk To Stn, 410 Yds N/E/F, 2 Sides Rd, 2 Floors Old House, Can Divide 2 Plots, 100% Vasthu, 4car Parks, 1 Lac p yard Fixed, Ph: 9948097719, 9848571719 [HA-3409]

■ Independent House for sale, G+1+ Pent House (East & South Corner) in 232Sq.yds in Maheswari Nagar, Bharat Nagar Colony (Moosapet) is for sale, 3.5Cr. Negotiable. Pls Contact: 7893118909 [H-189429]

LAND FOR SALE

■ RS: 6500 గజం 400 గజాల ప్లాటు రెండు వైపుల రోడ్స్‌తో కార్నర్ & పార్క్ ప్రక్కన @మన్‌సాన్‌పల్లి క్రాస్‌రోడ్ DTCP ఫైనల్ అప్రూవల్ Ph: 9966521191 [H-788393]

PLOT FOR SALE

■ షాద్‌నగర్ హైవే, శ్రీశైలంహైవేలో DTCP వెంచర్లో Open Plots కలవు, అన్ని డెవలప్‌మెంట్స్‌తో @ 8000/- to 15000/- వరకు. సంప్ర : 9949695027 [H-193320]

■ శ్రీశైలం హైవే ఆమనగల్ దగ్గరలో అతి తక్కువ ధరకే Open Plots కే.గజం1399/- రియల్‌ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు ఆసక్తి కలవారు సంప్ర. Sly 20K. Dhana రియల్ ఎస్టేట్ Ph: 7799266772 [HA-11800]

■ దసరా ఆఫర్‌లో: 605గ॥ల ప్లాట్ 3.5 Lakhs, రిజి॥ Rs.10K Extra, 30 శ్రీ గంధం చెట్లతో ప్లాట్. 12సం॥లలో కోటికి పైన ఆదాయం, Kangti, నారాయణఖేడ్ Ph: 9182970057 [H-781296]

■ కంపెని డైరెక్ట్ సేల్ (బెస్ట్ ప్రైస్) 14 బ్యాలన్స్ HMDA ఫైనల్ అప్రూవల్ ప్లాట్సు 150-800 Sq. @ BB నగర్ టౌన్, 100' సిటీ బస్సు రోడ్డు ఫేసింగ్ M/r మెట్రో, AIIMS, ఫోన్ : 9949912266 [HA 10836]

■ లాంచింగ్ ఆఫర్ 121 చ॥గ॥ల ప్లాట్ కేవలం 3,63,000/- రూ॥లు మాత్రమే 8 మహాగణి, 2 జామ మొక్కలతో, యాదగిరి గుట్ట నెమిలి దగ్గరలో సంప్ర: 9000008168 [H-793508]

■ Plots for Sale Commercial at Residential Badangpet, Nadergul Consultancy Charges 2% Call: 9676965176 [H-793418]

■ Mumbai Highway Facing, DTCP & RERA Approved, Residential Villa Plots @ Sadashivpet, Clear Title, Resale Assurance, Agents welcome Cont: 9381832150 [HA-755]

■ Manikonda Panchavati Colony Semi-Commercial 400 Sq. Yards N/F Plot & 300 Sq. Yards Residential East & South Corner Plot for Sale. Contact : (9AM - 10PM) Ph: 9246546336 [HA-4272]

SHOP FOR SALE

■ సికింద్రాబాద్ స్టేషన్ రేతిఫైల్ బస్టాప్ ఎదురుగా 2500చ॥ అడుగుల షాప్ అమ్మకం లేదా రెంట్‌కు కలదు. ఉడిపి టిఫిన్ సెంటర్‌కు అనుకూలం కాల్: 9000856222, 8885870000 [HA-11799]

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788377]

BUSINESS OFFER

■ ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన. LED's, TV's, AC's, Mobiles కొత్తవి కొన/అమ్మబడును. EMI, Credit Cardలో బ్యాలెన్స్ ఉన్నవారికి Spot పర్సనల్/ బిజినెస్ ఫైనాన్స్ సలహాలకై సంప్ర: 9100729447 [HA-3414]

OLD AGE HOME

■ శ్రీరామ ఓల్డ్ ఏజ్‌హోమ్ & హోమ్ కేర్ సర్వీసెస్ పక్షవాతంతో మంచాన వున్న ముసలివారికి, పేషెంట్లను మా హోమ్‌లో చేర్చుకోబడును 24గం. మీఇంటి వద్దనే ఉండి సేవ చేయుటకు (కేర్ టేకర్) స్త్రీ&పు॥లను పంపబడును. 8019779801, 9493725800 [HA-550]

SECOND SALES

■ LED TV, ఫ్రిడ్జ్, AC, ఫర్నిచర్ Cash or EMI & Credit Card పై ఇవ్వబడును. పొలము, ప్లాటు, ఇల్లు, కారు, బైక్ కొనబడును/ అమ్మబడును. బంగారం విడిపించబడును. Ph: 7799911759 [HA-2849]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, T.Praveena W/o. J.Jayabharath Reddy R/o. H.No. C-59, Huda Colony, Saroornagar, Ranga Reddy District -500035. T.S. has Changed my name as JAMMIDI PRAVEENA REDDY for all records. [HA-95360]

■ I, Pampari Sai Prasad S/o. Pampari Murali Gopal R/o. 1-5-84 Ganga Puthra Colony Old Alwal Secunderabad, Hyderabad-500010 have Changed my name to P.M. SAI PRASAD for all purposes. [HA-9189]

LOST

■ I, P Jyothi, W/o. P Yoganand, H.No.5-12-69/A, Mangapuram, H.B.Colony, Moula-Ali, Hyd-500040, T.S. I lost my Original Sale Deed Regarding Plot No.109, Sy.No. 124, extent 100 Sq.yards Situated at Cherlapally, Medchal-Malkajgiri Vide Sale Doct. No.555/2011, Dt: 28-01-2011 Regd. at S.R.O. Uppal as Well as link Sale Deed Doct. No.12175/2003 while Travelling at ECIL X Roads. If Any Found Please Call: 9347346081 [H-793475]

Wanted

■ లాండ్రీ సర్వీస్‌లో ఇస్త్రీ / Ironing చేయుటకు మనుషులు కావలెను. టిఫిన్ + మధ్యాహ్న భోజనం + జీతం- 21,000/- ఫోన్ : 8897754655 [H-189613]

■ ప్రముఖ సెక్యూరిటీ కంపెనీలో దిల్‌సుఖ్‌నగర్ నందు మేనేజర్స్ మరియు ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. Ph: 6281854047 [H-793472]

■ ఆర్ సి రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో అకౌంటెంట్‌గా పనిచేయుటకు లేడీస్ కావలెను. వ॥ 25 to 35 సం॥ మా అన్ని బ్రాంచులలో కావలెను. శని, ఆదివారం ఇంటర్వ్యూ: Timing :10AM to 5PM ఉప్పల్, Ph: D.Srihari. 8885375399/Babu: 9059862364 [H-788834]

■ వంట మనిషి(మగవారు) రెడ్డి హాస్టల్, అబిడ్స్, హైదరాబాద్ మెస్‌లో పనిచేయుటకు కావలెను. ఫోన్ 040-24753561, Email: rbvrres_1918@yahoo.co.in [HA-154]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కం., మార్కెటింగ్ చేయుటకు రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు, ఇన్సూరెన్సు ఏజెంట్స్ అన్ని కేటగిరీస్. మంచి కమీషన్. ఉచిత శిక్షణ & సపోర్ట్. Ph: 7036332956 [H-95351]

■ KPHBలో స్త్రీ/పు సెక్యూరిటీ గార్డ్స్: 15,000/- సె॥సూపర్ వైజర్స్: 20,000/- ఖాజాగూడలో లేడీ హౌస్ కీపింగ్-13,000/- ESI/PF, Q: 10th-డిగ్రీ Ph: 9963077722/ 9885657755 [H-793417]

■ రామకృష్ణ గ్రూపు (AP NO-1) VJA, HYD. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, ఇంటి/వంట పని, బేబికేర్ కొరకు వర్కర్స్ కావలెను, భోజనం+వసతి+జీతం:15-21 వేలు. ఏజెంట్లకు 5వేలు కమీషన్.9281452828,9281452833 [B-1068147]

■ We are Hiring HR Recruiters Qly. MBA(HR)/any Graduation, Salary: 25K-30K, Bike Must @Miyapur Ph: 9032200034 [HA-31131]

■ Waves Water Purifiers Requires Service Technicians & Sales Executives for Field Work, Fixed Sal + inc + Allowances + PF+ ESI Ph: 040 27892388/ 2011/ 6281547216 [H-793416]

■ Dhurya Forex PVT LTD Required: Accounts & Admin Executives fresh/Exp. (0-2yrs) Salary 20K Qly : BCom Computer, MBA, MCom, Mail Id: dhuryafx@gmail.com Ph: 7416493174 [H-193217]

FACULTY TEACHERS

■ Integral Group of Schools requires Principals,Vice - Principals, Coordinators, KG to Grade X all subject teachers and Accountants. Walk-in interviews on 26th, 27th, 28th, 30th October and 2nd Nov. Send your resume with latest photograph to Ph: 75699 58132, hr@integralfoundationschool.com. [HA-12436]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 — 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

1.89 లక్షల నగదు స్వాధీనం

ఇబ్రహీంపట్నం: ఎన్నికల కోడ్ నేపథ్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన వాహన తనిఖీల్లో 1.89 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మైబెల్లి తెలిపారు. పట్టుబడిన డబ్బును రిటర్నింగ్ అధికారులకు అప్పగించామని పేర్కొన్నారు.

గాయపడిన మహిళ మృతి


గీత(ఫైల్)

మొయినాబాద్: రాంగ్‌రూట్‌లో అతివేగంగా వెళ్తున్న కారు బైక్‌ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దంపతుల్లో భార్య మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు గ్రామానికి చెందిన గూడెం మార్క్‌సస్, అతని భార్య గూడెం గీత(29) ఈ నెల 17న రాత్రి హిమాయత్‌నగర్ వైపు నుంచి బైక్‌పై చిలుకూరుకు వెళ్తున్నారు. రాంగ్‌రూట్‌లో అతివేగంతో.. ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వీరిని నగరంలోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. శుక్రవారం మధ్యాహ్నం గీత మృతిచెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

తలకొండపల్లి: పనిచేసే స్థలం నుంచి తన స్వగ్రామానికి వెళ్తానని చెప్పిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. తలకొండపల్లి ఎస్ఐ శ్రీను తెలిపిన వివరాలు... బీహార్‌కు చెందిన మింటూరాం (23).. గత కొన్నేళ్లుగా తలకొండపల్లి మండలం పడకల్ శివారులోని పౌల్ట్రీ ఫాంలో పనిచేస్తున్నాడు. ఈనెల 11న మింటూరాం.. బీహార్ రాష్ట్రంలోని తన స్వగ్రామానికి వెళ్తున్నానని బంధువులకు చెప్పి పడకల్ నుంచి బయలుదేరాడు. అయితే అతను ఈరోజువరకు బీహార్‌కు చేరుకోలేదు. శుక్రవారం మింటురాం తండ్రి హరిందర్‌రాం తన కొడుకు కనిపించడంలేదని తలకొండపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు.

మహిళ మెడలో నుంచి మంగళసూత్రం చోరీ

ఇబ్రహీంపట్నం రూరల్: ఇంట్లో నిద్రిస్తున్న మహిళ మెడలోనుంచి మంగళసూత్రం ఎ త్తుకెళ్లిన సంఘటన ఆదిబట్ల పీఎస్ పరి దిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఆదిబ ట్ల సీఐ రఘువీర్‌రెడ్డి కథనం ప్రకారం.. తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ నీలం సంజీవరెడ్డి నగర్‌లో నివాసం ఉంటు న్న రజిత శుక్రవారం సాయంత్రం ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తు తెలి యని వ్యక్తి ఇంట్లో చొరబడి రజిత మెడలో ఉన్న మంగళసూత్రం లాక్కొని పారిపోయాడు. గమనించిన రజిత అతడిని ఫాలో అవ్వగా చెరువు వైపు పరిగెత్తినట్లు తెలిపింది. మహేశ్వరం జోన్ డీసీపీ శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం ఏసీపీ శ్రీనివాస్‌రావు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి గురువారం రెక్కీ నిర్వహించినట్లు సీసీ కెమెరాల ఆధారంగా తెలుసుకున్నారు. త్వరలో నిందితుడిని పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

ఆర్టీసు బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం: రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పీఎస్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ మైబెల్లి తెలిపిన వివరాలు.. ఇబ్రహీంపట్నంలోని శాస్త్రా గార్డెన్ వద్ద శుక్రవారం సుమారు 55 ఏళ్లున్న ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా యాచారం నుంచి ఇబ్రహీంపట్నం వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ప్రమాదంలో అతడు అక్కడికక్కడే చనిపోయాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రూ.3లక్షల నగదు పట్టివేత

మహేశ్వరం సీఐ ముని

మహేశ్వరం: మహేశ్వరం గేటు శ్రీశైలం జాతీయ రహదారి వద్ద శుక్రవారం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో రూ.3 లక్షల నగదును పట్టుకున్నట్లు మహేశ్వరం సీఐ ముని తెలిపారు. మహేశ్వరం గేటు వద్ద కందుకూరు మండలం లేమూర్‌కి చెందిన ప్రభుత్వ సివిల్ కాంట్రాక్టర్ యాదయ్య కారును పోలీసులు తనిఖీ చేయగా రూ.2 లక్షల నగదును పట్టుకున్నారు. అలాగే మండల పరిధిలోని మంఖాల్‌కి చెందిన అన్వేష్ బైక్‌ను తనిఖీ చేయగా బ్యాగులో రూ.లక్ష నగదును పోలీసులు పట్టుకున్నారు. కందుకూరు ఆర్డీఓకు నగదు అప్పగించామని సీఐ పేర్కొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు


చక్రతీర్థంలో పాల్గొన్న భక్తులు

పహాడీషరీఫ్: మామిడిపల్లిలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఉదయం బాలభోగం, హవనం అనంతరం ఆలయ ఆవరణలోని కొలనులో చక్రతీర్థం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను వీక్షించారు. కొలను గట్టున ఉత్సవ విగ్రహాలకు వేద పండితులు స్నానాది కార్యక్రమాలు కొనసాగించారు. ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల వెంకటేశ్‌వాల్మీకి, 11, 12 డివిజన్ల కార్పొరేటర్లు సుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్, బీఆర్‌ఎస్ నేత నిమ్మల నరేందర్ గౌడ్, పాలక మండలి సభ్యులు పద్మ శంకర్ గౌడ్, కృష్ణ నాయి, సద్ది సహదేవ్, అశోక్ ముదిరాజ్‌తో పాటు దామోదర్ సచిన్ సోని, ఎడ్ల రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఉత్సవ విగ్రహాలకు పూజలు చేస్తున్న పండితులు

జైపాల్ యాదవ్‌ను ఆశీర్వదించండి

- మిషన్ భగీరథ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్
- బీఆర్‌ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం


సంఘాయిలపల్లిలో మాట్లాడుతున్న వెంకటేశ్

తలకొండపల్లి: ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని మిషన్ భగీరథ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ ప్రజలను కోరారు. కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా జైపాల్ యాదవ్‌ను గెలిపించుకుందామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించి రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావాలన్నారు. కేసీఆర్ సీఎం అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. మండల పరిధిలోని మెదక్‌పల్లి, సంఘాయిపల్లి గ్రామాల్లో శుక్రవారం పర్యటించిన ఆయన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గ ప్రజలకు అండగా నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలో అధికార పీఠాన్ని దక్కించుకుంటామని వెంకటేశ్ ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా కల్వకుర్తిలో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తిర్మణీ నిర్మలాశ్రీశైలంగౌడ్, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాసుయాదవ్, మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ధరణి శివశంకర్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు నరేష్, మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు దర్వుల శంకర్, శివశంకర్‌రెడ్డి, సత్యం, వెంకటేష్, గణేశ్, సత్యనారాయణ, శ్రీశైలంగౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు యాదయ్య, రాత్లావత్ పాండు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

Canara Bank A Government of India Undertaking — Syndicate

రీజినల్ ఆఫీస్ I, హైదరాబాద్
మొబైల్: 9440905223, ల్యాండ్‌లైన్: 040 23311943
ఇ-మెయిల్: rohyd1rec@canarabank.com

అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులు దిగువ తెలిపిన కెనరా బ్యాంక్ బ్రాంచీల అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనంలోకి తీసుకోబడినవని, కెనరా బ్యాంక్ యొక్క దిగువ తెలిపిన బకాయిలు ప్లస్ వర్తింపజేయని వడ్డీ మరియు దానిపై బ్యాంక్ చార్జీలు రాబట్టుకునేందుకు సదరు ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ ఆ విధంగానే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" స్థితిలో విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. వాటి వివరాలు దిగువ తెలియజేయబడినవి:

ఇ-వేలం తేది మరియు సమయం: 30/11/2023 ఉ.11:30 గం. నుండి మ.12:30 గం.
(అమ్మకం ముగిసేంత వరకు ప్రతిసారి 5 నిమిషాల కాలవ్యవధి గల అపరిమిత పొడిగింపుతో)
బయానాను 28.11.2023న లేదా అలోగా సా.5.00 గం.లోగా డిపాజిట్ చేయాలి

క్ర.సం: 1) బషీర్‌బాగ్ బ్రాంచ్: రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(ల) పేరు మరియు చిరునామా: మెసర్స్ త్రినేత్ర జ్యెవెలర్స్, ప్రొప్రైటర్: వికాస్ కుమార్ అగర్వాల్ తండ్రి స్వర్గీయ శ్రీ విష్ణు కుమార్ అగర్వాల్, ఇ.నం.5-9-48/2, శాన్‌బాగ్ హోటల్ ఎదురుగా, మెయిన్‌రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్ - 500029, శ్రీ వికాస్ కుమార్ అగర్వాల్ (ప్రొప్రైటర్) తండ్రి స్వర్గీయ శ్రీ విష్ణు కుమార్ అగర్వాల్, మెసర్స్ త్రినేత్ర జ్యెవెలర్స్, ఇ.నం.5-9-48/2, శాన్‌బాగ్ హోటల్ ఎదురుగా, మెయిన్‌రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్ - 500029, శ్రీ విశాల్ కుమార్ అగర్వాల్ (గ్యారంటార్) తండ్రి స్వర్గీయ శ్రీ విష్ణు కుమార్ అగర్వాల్, మెసర్స్ త్రినేత్ర జ్యెవెలర్స్, ఇ.నం.5-9-48/2, శాన్‌బాగ్ హోటల్ ఎదురుగా, మెయిన్‌రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్ - 500029. అమ్మకం ప్రకటన తేది: 18.10.2023 ప్రకారం

మొత్తం కాంట్రాక్చువల్ రుణ బకాయిలు (18.10.2023 నాటికి): రూ.1,94,87,876.64 ప్లస్ 01.10.2023 నుండి వర్తింపుతో వర్తింపజేయని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు. డిమాండ్ నోటీసు తరువాత చెల్లించబడిన మొత్తాలు తగినవిధంగా లెక్కించబడినవి)

స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శంషాబాద్ గ్రామం మరియు మండలం, శాతంరాయి వద్దగల సర్వే నం.656లోని 1068 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ భూమి యావత్తు మరియు సరిహద్దులు ఉత్తరం: ఖాళీ భూమి, దక్షిణం: రోడ్డు, తూర్పు: భూమితో ఫ్యాక్టరీ స్వస్తిక్ సప్లయింగ్ కంపెనీ, పశ్చిమం: రోడ్డు. (Cersai ID: 100000750766 సేల్‌డీడ్ నం: 3275/2010 తేది: 29.11.2010 SRO: శంషాబాద్)

రిజర్వు ధర: రూ.1,73,00,000/- బయానా: రూ.17,30,000/- బిడ్ గుణకాలు: రూ.1,00,000/-

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని Authorised Officer, Canara Bank, Bashirbagh Branch, Hyderabad పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా Canara Bank, Bashirbagh Branch మరియు A/c No.209272434 IFSC కోడ్: CNRB0000878 కు జమయ్యేలా RTGS/NEFT/Fund Transfer ద్వారా డిపాజిట్ చేయవలెను.

*బ్యాంకుకు తెలిసిన మేరకు శాకట్టు రుణభారాలు లేవు. అయితే, బిడ్డర్లు శాకట్టు రుణభారాలు మరియు ఆస్తి టైటిల్ మొ॥ వాటికి సంబంధించి స్వంత విచారణలను చేసుకోవలెను మరియు ఇ-వేలంలో పాల్గొనవలెను. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన 'E-Auction' లింక్‌ను రిఫర్ చేయండి లేదా శ్రీ జి.అరుణ్‌కుమార్,చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, బషీర్‌బాగ్ బ్రాంచ్, హైదరాబాద్, ఫోన్ నం.040-23436941, మొబైల్: 9535252804 వారిని ఏ పనిరోజునైనా కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.

ఇతర నియమ నిబంధనలు: a) వేలం/బిడ్డింగ్ వెబ్‌సైట్ https://indianbankseauction.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే ఉంటుంది. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనే ముందు సవివరమైన నిబంధనల కోసం వెబ్‌సైట్ చూడవలసిందిగా సూచించబడుచున్నారు. b) ఆస్తిని 24.11.2023న ఉ.11.00 గం. మరియు మ.3.00 గం. మధ్య అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో తనిఖీ చేసుకోవచ్చును. c) ఆస్తి రిజర్వుధర కంటే ఎక్కువకు విక్రయించబడును మరియు పాల్గొనే బిడ్డర్లు వేలం ప్రక్రియ కాలంలో వారి ఆఫర్‌ను తదుపరి పెంచుకోవచ్చును. d) కాగోరు బిడ్డర్లు చెల్లుబాటగు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ మరియు ఇ-మెయిల్ అడ్రస్ కలిగివుండాలి. డిజిటల్ సిగ్నేచర్‌కు సంబంధించిన వివరాల కోసం సర్వీస్ ప్రొవైడర్ M/s CANBANK COMPUTER SERVICES LTD, No.218, JP రాయల్, 1వ అంతస్తు, శాంపీజ్ రోడ్, 2వ మెయిన్, మార్కెట్ సమీపాన, మల్లేశ్వరం, బెంగళూరు, కర్ణాటక - 560003, సంప్రదించు నం.+91 08023469661, మొబైల్: 9444805621, 8553643144, ఇ-మెయిల్: eauction@ccsl.co.in వారిని సంప్రదించండి. e) బయానా మొత్తమును చెల్లించిన తరువాత, కాగోరు బిడ్డర్లు దిగువ తెలిపిన డాక్యుమెంట్ల కాపీలను/ వివరాలను 28.11.2023న సా.5:00 గం.కు లేదా అలోగా పైన తెలిపిన కెనరాబ్యాంక్ బ్రాంచ్‌కు స్వయంగా లేదా ఇ-మెయిల్ ద్వారా దాఖలు చేయాలి. అవి (i) బయానా మొత్తం నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్. RTGS/NEFT ద్వారా చెల్లిస్తే UTR నంబరుతో దాని అక్నాలెడ్జ్‌మెంట్ రశీదు. (ii) పాన్‌కార్డు, ఐడి ప్రూఫ్ మరియు చిరునామా రుజువు ఫొటో కాపీలు. అయితే గెలుపొందిన బిడ్డరు బిడ్ మొత్తంలో 25% మిగిలిన మొత్తాన్ని చెల్లించే సమయంలో బ్యాంకుకు ఈ అసలు డాక్యుమెంట్లను చూపించవలెను. (iii) బిడ్డర్ల పేరు, సంప్రదించాల్సిన నంబరు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి. (iv) బయానా ఆన్‌లైన్ వాపసు కోసం బిడ్డర్ల అకౌంట్ వివరాలు. f) కాగోరు బిడ్డర్లు తమ పేర్లను https://indianbankseauction.com పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి మరియు ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. కాగోరు బిడ్డరు సర్వీస్ ప్రొవైడర్ M/s CANBANK COMPUTER SERVICES LTD, No.218, JP రాయల్, 1వ అంతస్తు, శాంపీజ్ రోడ్, 2వ మెయిన్, మార్కెట్ సమీపాన, మల్లేశ్వరం, బెంగళూరు, కర్ణాటక - 560003, సంప్రదించు నం.+91 08023469661, మొబైల్: 9444805621,8553643144, ఇ-మెయిల్: eauction@ccsl.co.in వారి నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చును. g) విఫలమైన బిడ్డరుచే దాఖలు చేసినబయానా వారికి వాపసు ఇవ్వబడును. బయానాకు ఎటువంటి వడ్డీ చెల్లించబడదు. h) సఫలీకృత బిడ్డరు అమ్మకం ధరలో 25% (ఇంతకుముందే చెల్లించిన బయానాతో సహా) అతనిని/ఆమెను సఫలీకృత బిడ్డరుగా ప్రకటించిన వెంటనే మరియు మిగిలిన మొత్తాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ అమ్మకం నిర్ధారించిన తేదీ నుండి 15 రోజులలోగా డిపాజిట్ చేయాలి. ఒకవేళ గెలుపొందిన బిడ్డరు అమ్మకం ధర చెల్లించుటలో విఫలమైతే, అతను డిపాజిట్ చేసిన మొత్తం ఎటువంటి నోటీసు లేకుండా అధీకృత అధికారిచే జప్తు చేసుకోబడుతుంది మరియు ఆస్తి మరోసారి అమ్మకానికి ఉంచబడుతుంది. (i) రూ.50.00 లక్షల (యాభై లక్షల రూపాయలు) మరియు ఆపై సేల్ ప్రొసీడ్స్ కోసం అమ్మకం మొత్తంలో 1% రేటు వంతున TDS ను గెలుపొందిన బిడ్డరు విడిగా చెల్లించాలి. (j) వర్తించువిధంగా కన్వేయన్స్ కొరకు అన్ని చార్జీలు, స్టాంప్ సుంకం/ GST, రిజిస్ట్రేషన్ చార్జీలు మొదలగు వాటిని సఫలీకృత బిడ్డరే భరించాలి. అన్ని చట్టబద్ధ/ చట్టబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు మొ॥ వాటిని సఫలీకృత బిడ్డరే భరించాలి. m) ఏ కారణం తెలియజేయకుండానే ఇ-వేలంను వాయిదావేయుటకు / రద్దుచేయుటకు లేదా ఇ-వేలం నియమ నిబంధనలను మార్చువేయుటకు అధీకృత అధికారి హక్కు కలిగి ఉన్నారు. k) ఇంటర్నెట్ యాక్సెస్ లేని, ఇ-వేలంలో పాల్గొనుటకు ఆసక్తి ఉన్న బిడ్డర్ల విషయంలో, వారు ఫెసిలిటేటింగ్ సెంటర్‌గా ఉన్నటువంటి సంబంధిత రీజినల్ ఆఫీస్ - హైదరాబాద్ -1 వారిని సంప్రదించవచ్చును. వారు అవసరమైన ఏర్పాట్లు చేస్తారు. o) సర్వీస్ ప్రొవైడర్ M/s CANBANK COMPUTER SERVICES LTD, No.218, JP రాయల్, 1వ అంతస్తు, శాంపీజ్ రోడ్, 2వ మెయిన్, మార్కెట్ సమీపాన, మల్లేశ్వరం, బెంగళూరు, కర్ణాటక- 560003, ఇ-మెయిల్: eauction@ccsl.co.in, సంప్రదించు నం. +91-08023469661, మొబైల్: 9444805621, 8553643144.

ప్రత్యేక సూచన/ హెచ్చరిక: బిడ్డర్లు తమ సొంత ప్రయోజనం మేరకు చివరి నిమిషాలలో/ క్షణాలలో బిడ్డింగ్ వేయటాన్ని నివారించాలి. కెనరా బ్యాంక్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అట్టి సందర్భాలలో బిడ్డరు లేదా అమ్మకందారు పక్షాన జరిగే ఏవేని తప్పిదాలు/ వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొ॥ వాటికి) బాధ్యత వహించరు. అట్టి క్లిష్ట పరిస్థితిని నివారించే క్రమంలో బ్యాకప్ మరియు విద్యుత్ సరఫరా వంటి అవసరమైన అన్ని ఏర్పాట్లు/ ప్రత్యామ్నాయాలను మరియు అట్టి స్థితికి అనుగుణంగా వారికి వీలు కలిగేలా మరియు వేలంలో వారు విజయవంతంగా పాల్గొనేందుకు, సాధ్యపడేందుకు అవసరమైనటువంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి.

తేది: 20.10.2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్